# నవతరం
నేటితరం కోసం...

హైదరాబాద్ | శుక్రవారం, జనవరి 2, 2026 | సంపుటి:11 | సంచిక : 254 | పేజీలు: 8 | వెల : రూ.5






బీఎస్ఎన్ఎల్
వైఫై కాలింగ్ సేవలు


# పాలమూరు ప్రాజెక్టు మార్పులో భారీ స్కామ్

- నీళ్లపై నిజాలు బట్టబయలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం.
- కేసీఆర్ సంతకంతో తెలంగాణకు నష్టం
- జలవివాదంతో రాజకీయ లబ్ధి ప్రయత్నం
- తెలంగాణకు రావాల్సిన నీళ్ల కోసం పోరాటం



2లో



# దేశం అందరిదీ..

కులమతాలకు అతీతంగా ఉండాలి: మోహన్ భగవత్

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- కులమతాలకు అతీతంగా దేశాన్ని చూడాలి
- జాతీయ ఐక్యతే అసలైన బలం - డెహ్రాడూన్ ఘటనతో ప్రాధాన్యత
- భగవత్ వ్యాఖ్యలకు రాజకీయ స్వాగతం

పుతిన్ నివాసంపై దాడి ఆరోపణలు

# అమెరికా ఖండన

- ఉక్రెయిన్ డ్రోన్ దాడి యత్నమని రష్యా ఆరోపణ
- ఎలాంటి ఆధారాలు లేవన్న సీఐఏ
- వాల్‌స్ట్రీట్ జర్నల్ కీలక కథనం
- డ్రోన్లు నిర్వీర్యం చేశామన్న రష్యా
- అంతర్జాతీయ స్థాయిలో ఆరోపణలపై సందేహాలు



2లో

## బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం

- పాలమూరు ప్రాజెక్టుపై ఉత్తమ్ ఘాటు విమర్శ
- రూ.80 వేల కోట్ల ప్రాజెక్టు ఖర్చు చేసింది రూ.27 వేల కోట్లు మాత్రమే
- 35 శాతం పనులే పూర్తి
- కాంగ్రెస్ వచ్చాక పనులకు వేగం
- గత పాలనలో జల విధాన వైఫల్యం
- రైతులకే ప్రభుత్వం ప్రాధాన్యం



## రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల

# పెట్టుబడుల ఆకర్షణ

- తిరిగి ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు
- విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు
- 'సూపర్ సిక్స్' హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం



2లో

2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివ ృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని

## 45 రోజులు అని చెప్పాం..
## 35 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపాం!



- శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులకు పవన్ శంకుస్థాపన
- కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది
- ముక్కోటి పర్వదినాన సమస్యకు పరిష్కారం చూపడం ఆనందంగా ఉంది

## డీఆర్డీవో దేశ రక్షణకు
## వెన్నెముక: రాజ్‌నాథ్‌సింగ్

- 68వ ఆవిరావీ దినోత్సవంలో రక్షణ మంత్రి పాల్గొనడం
- ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధాల ప్రభావం
- సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత
- ఆత్మనిరర్ భారత్‌కు బలమైన ఆధారం
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి పిలుపు



# దేశం అందరిదీ..

మోహన్ భగవత్ వ్యాఖ్యలను బీజేపీ, శివసేన నేతలు స్వాగతిస్తూ, సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేసే దిశగా ఇవి మార్గనిర్దేశకంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన సూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్క ృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల ద ృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాత ృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ

ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి. రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివ ృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు స ృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర?యాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివ ృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

# పాలమూరు ప్రాజెక్టు మార్పులో భారీ స్కామ్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ వెనుక ఉన్న ప్రధాన కారణాల్లో నీళ్ల హక్కులు అగ్రస్థానంలో ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ప్రజాభవన్‌లో "నీళ్లు %--% నిజాలు" అనే అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ, గత పాలకుల తప్పిదాలు, ముఖ్యంగా పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంలో జరిగిన అవకతవకలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మార్పు వెనుక భారీ స్కామ్ దాగి ఉందని, అది తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని, క ృష్ణా?%--%గోదావరి జలాలను సక్రమంగా వినియోగించి ఉంటే రాష్ట్రం ఈనాటికే మరింత అభివ ృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిచేదని ఆయన వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ నీళ్ల విషయంలో జరిగిన అన్యాయాలను ప్రజలు ప్రశ్నించారని, పీజేఆర్ ప్రభుత్వం సైతం నీటి విధానాలపై విమర్శలు ఎదుర్కొందని గుర్తు చేశారు. గతంలో జరిగిన పొరపాట్లను ఇప్పుడు సరిదిద్దుకునే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తోందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు క ృష్ణా? జలాల్లో 811 టీఎంసీలు కేటాయించిన చరిత్రను గుర్తు చేస్తూ, రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఒప్పందాలు తెలంగాణకు ఎలా నష్టం చేశాయో వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం క ృష్ణా? జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారని, ఆ 299 టీఎంసీలు సరిపోతాయని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఒక్క సంతకం వల్లే ఏపీకి 66 శాతం, తెలంగాణకు కేవలం 34 శాతం జలాలకే పరిమితం అయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇది చారిత్రక తప్పిదమని, తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టిన చర్యగా ఆయన అభివరి?ంచారు. నదీ పరివాహక ప్రాంతం, భౌగోళిక పరిస్థితులు, సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే క ృష్ణా? జలాల్లో తెలంగాణకు కనీసం 71 శాతం వాటా రావాల్సి ఉందని సీఎం స్పష్టం చేశారు. అయినా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తుది తీర్పు రాకుండా కావాలనే వాయిదాలు పడేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే పాలమూరు ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వెనుక కూడా రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. జూరాల వద్ద ప్రారంభమైతే తక్కువ ఖర్చుతో, త్వరగా పూర్తి అయ్యే అవకాశమున్న ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడం వల్ల వ్యయం విపరీతంగా పెరిగిందని, లిఫ్టింగ్ ఖర్చులు, విద్యుత్ భారాలు, సాంకేతిక సమస్యలు పెరిగాయని వివరించారు. ఈ మార్పు వల్ల కొందరికి లాభం చేకూర్చేందుకే నిర?యాలు తీసుకున్నారని, ఇది ఒక సాధారణ విధానపరమైన తప్పిదం కాదని, వ్యవస్థాగత స్కామ్ అని అన్నారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల ముందుకు తీసుకురావడమే "నీళ్లు %--% నిజాలు" ప్రజెంటేషన్ ఉద్దేశమని సీఎం తెలిపారు. మరోవైపు, తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాన్ని మళ్లీ రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ, ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం పాలైందని, ఆ పార్టీ భవిష్యత్తుపై కేసీఆర్‌కు ఆందోళన పెరిగిందని అన్నారు. పార్టీ మనుగడ కోసం మళ్లీ జలవివాదాన్ని రగిలించి, తెలంగాణ%--%ఆంధ్రప్రదేశ్ మధ్య వైషమ్యాలు స ృష్టించాలన్నదే కేసీఆర్ వ్యూహమని విమర్శించారు.

### పుతిన్ నివాసంపై దాడి ఆరోపణలు

# అమెరికా ఖండన

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించిందన్న క్రెమ్లిన్ ఆరోపణలపై అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త మలుపు తిరిగింది. ఈ అంశంపై అమెరికా గట్టి షాక్ ఇచ్చింది. రష్యా చెబుతున్నట్లుగా పుతిన్‌ను హత్య చేయడానికి లేదా ఆయన నివాసంపై దాడి చేయడానికి ఉక్రెయిన్ ప్రయత్నించిందన్న ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లేవని అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సీఐఏ స్పష్టంగా తేల్చి చెప్పింది. దీంతో క్రెమ్లిన్ చేస్తున్న ఆరోపణల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తుతున్నాయి. రష్యా వాదన ప్రకారం, నోవ్‌గొరొడ్ ప్రాంతంలో ఉన్న పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు ఉక్రెయిన్ డ్రోన్లతో దాడి చేయడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. దీనిని ఉగ్రదాడిగా అభివరి?ంచిన క్రెమ్లిన్, ఉక్రెయిన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లను రష్యా భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయని వెల్లడించింది. పుతిన్ నివాసానికి ఎలాంటి నష్టం జరగలేదని, ప్రాణనష్టం కూడా లేదని పేర్కొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ద ృశ్యాలను రష్యా విడుదల చేయడం ద్వారా తన వాదనకు బలం చేకూర్చే ప్రయత్నం చేసింది. అయితే ఈ ఆరోపణలను అమెరికా పూర్తిగా ఖండించింది. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడికి ప్రయత్నించిందన్న ఆరోపణలకు ఎలాంటి విశ్వసనీయ ఆధారాలు లేవని సీఐఏ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రముఖ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కీలక కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం, ఉక్రెయిన్ పుతిన్ వ్యక్తిగత నివాసం ఉన్న ప్రాంతానికి సమీపంలో ఉన్న సైనిక లక్ష్యాలపై దాడి చేయాలని యోచించి ఉండొచ్చని, కానీ ఆయన ఇంటికి అత్యంత దగ్గరలో ఎలాంటి సైనిక స్థావరాలు లేవని ఒక అమెరికా అధికారి వెల్లడించారు. అంటే పుతిన్ నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా దాడి చేయాలన్న ఉద్దేశం ఉక్రెయిన్‌కు లేదని ఆ కథనం స్పష్టం చేసింది.దఈ పరిణామాలు రష్యా%--%ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన ప్రచార యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఒకవైపు రష్యా, ఉక్రెయిన్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ అంతర్జాతీయ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు అమెరికా వంటి శక్తివంతమైన దేశాలు వాటిని ఖండించడం ద్వారా క్రెమ్లిన్ కథనానికి ఎదురుదెబ్బ ఇస్తున్నాయి. పుతిన్ నివాసంపై దాడి యత్నం జరిగిందన్న వార్తను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఖండించడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు రష్యా వాదనకు అంతర్జాతీయ స్థాయిలో మద్దతు లభించలేదని స్పష్టంగా చూపిస్తున్నాయి.

## 45 రోజులు అని చెప్పాం.. 35 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపాం!

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.20.77 కోట్లతో చేపట్టనున్న ఈ ఆధునీకరణ పనులు కోనసీమ కొబ్బరి రైతులకు పెద్ద ఊరట కలిగించనున్నాయి. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోనసీమ కొబ్బరి రైతుల కన్నీరు తనను కదిలించిందన్నారు. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్‌తో వస్తామని చెప్పిన తాము.. 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునీకరణకు అడుగులు వేశామని తెలిపారు. ముక్కోటి పర్వదినాన ఈ సమస్యకు పరిష్కారం చూపడం ఆనందంగా ఉందన్నారు. రైతుల ఆవేదనను మనసుతో విని తక్షణమే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క ృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే శంకరగుప్తం డ్రెయిన్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక ద ృష్టి సారించాలని ఆదేశించారు. డ్రెయిన్ ఆధునీకరణతో వందలాది కొబ్బరి రైతులకు ఉపశమనం కలుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# డీఆర్డీవో దేశ రక్షణకు వెన్నెముక: రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్: రక్షణ పరిశోధన, అభివ ృద్ధి సంస్థ (డీఆర్డీవో) 68వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, దేశ రక్షణ రంగంలో డీఆర్డీవో పోషిస్తున్న కీలక పాత్రను ఘనంగా కొనియాడారు. దేశీయంగా అభివ ృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు ఇటీవల నిర్వహించిన లి'ఆపరేషన్ సిందూర్'లిలో నిర?యాత్మక పాత్ర పోషించాయని పేర్కొంటూ, భారత ఆయుధాల సత్తా ప్రపంచానికి మరోసారి స్పష్టంగా తెలిసిందని అన్నారు. ఇది డీఆర్డీవో శాస్త్రవేత్తల అచంచలమైన నిబద్ధత, పరిశోధనా నైపుణ్యం, దేశ భద్రతపై ఉన్న అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు. ఆధునిక యుద్ధాల్లో వైమానిక రక్షణ వ్యవస్థల ప్రాధాన్యత ఎంత కీలకమో ఆపరేషన్ సిందూర్ సమయంలో స్పష్టమైందని పేర్కొంటూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' కార్యక్రమం రూపకల్పన, అమలు బాధ్యతను డీఆర్డీవోకు అప్పగించినట్లు రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశంలోని కీలక మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక సంస్థాపనలకు సమగ్ర ఎయిర్ డిఫెన్స్ కవచం కల్పించనున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో డీఆర్డీవో కీలక స్థంభంగా మారిందని, స్వదేశీ సాంకేతికతతో సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు, పరికరాలు అందించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని గణనీయంగా తగ్గించిందని అన్నారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు చూపుతున్న క్రమశిక్షణ, ఆవిష్కరణాత్మక ఆలోచన, దేశభక్తి భారత రక్షణ సన్నద్ధతకు వెన్నెముకగా నిలుస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, ప్రైవేట్ రంగం, విద్యాసంస్థలు, స్టార్టప్‌లతో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచిస్తూ, రక్షణ రంగంలో ఒక సమగ్ర, బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడేందుకు ఈ సహకారం కీలకమని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా నిరంతరం నేర్చుకుంటూ, భవిష్యత్ యుద్ధ అవసరాలకు సిద్ధంగా ఉండాలని డీఆర్డీవో శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. మొత్తం మీద, డీఆర్డీవో 68వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు, స్వదేశీ రక్షణ పరిశోధనల ప్రాధాన్యతను, భారత రక్షణ రంగ భవిష్యత్ దిశను స్పష్టంగా ఆవిష్కరించాయి.

## జనవరి 1 నుంచి బీఎస్ఎన్ఎల్ వైఫై కాలింగ్ సేవలు

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (%దీూచీూ%) కొత్త సంవత్సరానికి తమ వినియోగదారులకు కీలకమైన డిజిటల్ కానుకను అందించింది. జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ వైఫై (%ఎశీఔఱఖీఱ%) లేదా వైఫై కాలింగ్ సేవలను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సేవలు బీఎస్ఎన్ఎల్ వినియోగదారులందరికీ ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం విశేషం. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉండే ప్రాంతాల్లో ఎదురయ్యే కాలింగ్ సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలవనుంది. ముఖ్యంగా బేస్‌మెంట్‌లు, బహుళ అంతస్తుల భవనాల లోపలి భాగాలు, ఇండోర్ ప్రదేశాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలు వంటి చోట్ల సిగ్నల్ అందక ఇబ్బంది పడే వినియోగదారులకు ఈ సేవ ఎంతగానో ఉపయోగపడనుంది. ఇకపై సెల్ టవర్ సిగ్నల్ లేకపోయినా, వైఫై కనెక్షన్ ఉంటే చాలుస్పష్టమైన వాయిస్ కాల్స్ చేయవచ్చు.

ఈ వైఫై కాలింగ్ సేవల ప్రత్యేకత ఏమిటంటే, వినియోగదారులు ప్రత్యేక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. తమ స్మార్ట్‌ఫోన్‌లో ఉన్న సాధారణ డయలర్ నుంచే నేరుగా కాల్స్ చేసుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ వైఫై అయినా, ఇతర ఏదైనా నమ్మదగిన వైఫై నెట్‌వర్క్ అయినా ఉపయోగించుకోవచ్చు. దీంతో కాల్ క్వాలిటీ మెరుగుపడటమే కాకుండా, కాల్ డ్రాప్స్ సమస్య కూడా గణనీయంగా తగ్గనుంది.

కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో, దేశవ్యాప్తంగా టెలికాం నెట్‌వర్క్‌ను ఆధునీకరించే కార్యక్రమంలో భాగంగానే ఈ సేవలను ప్రవేశపెట్టినట్లు పేర్కొంది. ముఖ్యంగా ఇప్పటివరకు సరైన కనెక్టివిటీ అందని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సమానత్వాన్ని తీసుకురావడమే లక్ష్యమని తెలిపింది. ఇది 'డిజిటల్ ఇండియా' లక్ష్యాల సాధనలో ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం



తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టులలో ఒకటైన పాలమూరు%--%రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (%ూ=ూ×%)పై రాజకీయ విమర్శలు మరింత తీవ్రతరమయ్యాయి. ఈ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ స్థాయిలో అమలు చేసిందన్న అంశంపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గణాంకాలతో ఖండించారు. పాలమూరు ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించిన ప్రకారం, పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పూర్తవ్వాలంటే సుమారు రూ. 80,000 కోట్లు అవసరం. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో ఈ ప్రాజెక్టుపై ఖర్చు చేసింది కేవలం రూ. 27,000 కోట్లు మాత్రమే. అంటే మొత్తం వ్యయంలో మూడో వంతు కూడా ఖర్చు చేయని పరిస్థితి. ఇంత తక్కువ పెట్టుబడితో ప్రాజెక్టు పనులు కేవలం 30%--%35 శాతం మాత్రమే పూర్తయ్యాయి. అలాంటి పరిస్థితిలో "90 శాతం పనులు పూర్తయ్యాయి" అని కేసీఆర్, హరీష్ రావులు ఎలా చెబుతున్నారని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఇది కేవలం రాజకీయ అబద్ధప్రచారమే తప్ప, వాస్తవాలకు ఏమాత్రం సంబంధం లేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తక్కువ కాలంలోనే ఈ ప్రాజెక్టును పునఃపరిశీలించి, పనులకు వేగం పెంచిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ. 7,000 కోట్లు కేటాయించి, కీలక పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం, తప్పు ప్రణాళికల వల్ల ప్రాజెక్టు వ్యయం పెరిగి, ప్రయోజనం తగ్గిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా క ృష్ణా? నదీ జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను ఖరారు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీని వల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరిగిందని పేర్కొన్నారు. క ృష్ణా?, గోదావరి నదీ జలాల వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గ సభ్యులకు లోతైన ప్రజెంటేషన్ ఇచ్చినట్లు ఉత్తమ్ తెలిపారు. గత పదేళ్ల పాలనలో తీసుకున్న తప్పు నిర?యాలు, లోపభూయిష్ట డిజైన్లు, అపూర? భూసేకరణ వల్ల పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగలేకపోయిందని వివరించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాల పేరుతో హడావిడి చేయడం తప్ప, కెనాల్ నెట్‌వర్క్, భూసేకరణ వంటి మౌలిక అంశాలను పట్టించుకోలేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఒక్కటేనని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారుఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు అందించడం. అన్ని అడ్డంకులను అధిగమించి, అవసరమైన నిధులను సమీకరించి, ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. సాగునీటి రంగంలో పారదర్శకత, బాధ్యతతో ముందుకు సాగుతామని, కేవలం ప్రకటనలతో కాదు, క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ఇకపై అసత్య ప్రచారాలకు తావులేదని, వాస్తవాలే ప్రజల ముందుంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టమైన సంకేతం ఇచ్చారు.

# అల్లరిమూకల అఘాయిత్యాలు

**బాధ్యతలు వదిలి, మద్యానికి బానిసలై గొడవలకు తెర లేపుతున్న వైనం**

**వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా కొట్లాటకు దిగుతున్న తీరు**

**మద్యం మత్తులో వారిలో వారికే గొడవలు**

**ఆడవారిని గేలి చేస్తూ, అసభ్యకరమైన పదజాలాలతో సంభాషణలు**

**పోలీసు సారు పట్టించుకోండి అని వేడుకుంటున్న ప్రజలు**



నవతరం, భద్రాద్రి బ్యూరో / అశ్వారావుపేట / హైదరాబాద్: కొందరు చదువుకున్నవారైతే, మరికొందరు నిరక్షరాస్యులు. కొందరు బీదవారు మరికొందరు ధనికులు అంతా ఒకటై ఒక్కో గ్రామంలోని బజారుకో బెల్ట్ షాపు 24 గంటలు తెరిచి ఉండడంతో పని పాటలు వదిలి తల్లిదండ్రులను పట్టించుకోకుండా, మద్యానికి బానిసై ఆకతాయంగా రేయింబగళ్ళు మద్యం సేవిస్తూ%౫ా% మత్తులో అసభ్యకర పదజాలాలతో గొడవలు పడుతూ, కష్టపడి పనిచేసి సేదదీరుదామని అంగడికి వచ్చిన కష్టమర్లపై ఎగబడి, అవసరమైతే కూల్డ్రింక్ మరియు బెల్టు షాపుల యజమానులపై కూడా దాడి చేస్తున్నారు. వయసులో పెద్దవారా, చిన్నవారా? అనే తేడా చూడకుండా ఒరేయ్, ఒసేయ్,, అనే పదజాలాలతో దురాషేలాడుతున్నారు. బీరు సీసాలతో తలలు పగల కొడతామని మరీ బెదిరిస్తున్న వైనం అశ్వరావుపేట మండల పరిసర ప్రాంతాలలో అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ఉదాహరణకు గత నాలుగు రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం, ఊట్లపల్లి గ్రామంలో తన వ ృత్తి పనులను ముగించుకొని ఇంటికి తిరిగి వస్తూ సేదతీరుదామని ఒక కూల్ డ్రింక్ షాప్ దగ్గర ఆగిన విలేఖరిపై పక్కనే ఉన్న వేదాంతపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు లిక్కర్ తాగి బెదిరించడం జరిగిందని ఆ గ్రామ ప్రజలు తెలియజేశారు. ఆకతాయిలు ఎప్పుడూ ఇలానే గొడవలకు తెగబడుతూ ఎంతోమంది అమాయకులను ఇబ్బందులకు గురి చేసినట్లు ఆ గ్రామ ప్రజలు ముక్తాకంఠంతో చెప్పడం జరిగింది.

### రాజకీయ అండదండలతో అఘాయిత్యాలు

ఇక్కడ మరొక మెలిక ఉంది. అదేమిటంటే ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే మురాకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉండడం చర్చనీయాంశంగా మారింది. వాళ్లు అఘాయిత్యాలు చేసుకుంటూనే పోతుంటారు. వీళ్లని కాపాడుతూ వీళ్ళ వెనువెంట ఈ రాజకీయ వర్గాలు సమర్థిస్తూ ఇబ్బందులకు గురైన అనేకమంది బాధితులను సెటిల్మెంట్ పేరుతో ఒడ్డున పడేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మరి ఈ ఆకతాయిల భవిష్యత్తును ఎవరూ కాపాడాలనే కోణంలో చూస్తే అంతా స్వార్థమే కనిపించడం గమత్తైన విషయం.

### వీళ్ళ భవిష్యత్తు పరిస్థితి ఏమిటి?

పిల్ల కాకికి ఏమి తెలుసు ఉండేలు దెబ్బ అనే చందస్సున ఈ ఆకతాయిల పోకడలు ఇంకా ఇలానే కొనసాగడం విశేషం. ఇకనైనా పోలీసు అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని, వారికి అర్థమయ్యే భాషలో నచ్చజెప్పి కఠిన చర్యలు తీసుకుంటారో, పట్టించుకోకుండా గాలికొదిలేస్తారో? వేచి చూడాల్సిందే,,. మనిషికో మాట గొడ్డుకో దెబ్బ అన్నారు పెద్దలు. మరి ఎన్ని దెబ్బలు కొట్టినా వీళ్ళ అఘాయిత్యాలకు చెక్ పడే సమయం ఇంకా రాకపోవడం సిగ్గుచేటని కొందరు మేధావులు,విశ్లేషకులు మాట్లాడుతున్నారు.

### పోలీసు వారు పట్టించుకుంటారో లేదో వేచి చూడాల్సిందే

తిడితే తిట్టాడు,,మద్యం మత్తులో ఉన్నాడు పోనీలే అని వదిలేస్తే, రేపు కొట్టవచ్చు. ఇంకో రోజు అదే మద్యం మత్తులో పశువుల ప్రవర్తించి హత్యలు, అత్యాచారాలు చేసే అవకాశం లేకపోలేదని,మరోసారి ప్రజలు రక్షకభట డిపార్ట్మెంటును ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### పరిశీలిస్తే వీళ్ళపై అనేక కేసులు

ఎన్నోసార్లు అశ్వరావుపేట మండల పోలీసు ఠాణాలో ఈ ఆకతాయిలపై కేసులు నమోదైనట్లు తెలియ వచ్చిన సమాచారం. ఎదుటివారిని రెచ్చగొట్టి కొట్టిన సందరాేలు ఎన్నో ఉన్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. మరి అయితే పోలీసు వారు వారిపై చర్యలు తీసుకోవడం లేదా? లేక మందలించి వదిలేస్తున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. తుదకు సదరు విలేఖరి అశ్వరావుపేట పోలీసు స్టేషన్లో కేసు పెట్టినట్లు సమాచారం. ఇలాంటి ఆకతాయిల వలన తనకు కలిగిన ఇబ్బంది ఇతరులకు కలగకూడదననే నెపంతో, తనదైన శైలిలో అక్కడి ప్రజలను కొందరు పెద్దలను విచారించి, ప్రాణభయంతో పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కినట్లు సమాచారం.





## గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినవారు

### :::సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

గుమ్మడి గల మున్సిపాలిటీ. నవతరం:- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మండల తహసిల్దార్ పరమేశ్ గారిని, గుమ్మడిదల మున్సిపాలిటీ కమిషనర్ దశరథ్ గారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా వారిని శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన సంవత్సరం ప్రజలకు మరింత శ్రేయస్కరంగా ఉండాలని, అధికారులు ప్రజాసేవలో మరింత ముందుండాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు.

# వివేకానంద సూార్తితో యువత ముందుకు సాగాలి

**జయంతి సందఠరేగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా ఉత్సవాలు**

**ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**





గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- స్వామి వివేకానంద సూార్తితో యువత ముందుకు సాగాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 12న జరగనున్న స్వామి వివేకానంద జయంతి సందఠరేగా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ క్యాంపు కార్యాలయంలో ట్రస్ట్ సభ్యులతో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందఠరేగా ఆయన నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో క్రీడాసూార్తిని పెంపొందించేందుకు, వివేకానంద ఆశయాలను ప్రతిషి'ంచేందుకు జనవరి 10, 11, 12 తేదీలలో గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం ఆయన ఆ పాఠశాల క్రీడామైదానాన్ని స్వయంగా పరిశీలించారు. క్రీడాకారులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.క ృష?, పీఈటీ, కబడ్డీ కోచ్ అమ్మగారి విషు?వర్ధన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, పి శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్‌కుమార్, కరుణాకర్‌గౌడ్, చంద్రారెడ్డి, జయపాల్‌రెడ్డి, నర్సింలు, సత్యం ముదిరాజ్, సాయిగౌడ్, సాయి యాదవ్, బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసిన జిన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

జిన్నారం మున్సిపాలిటీ నవతరం :- ఈరోజు నర్సాపూర్ శాసనసభ్యురాలు మాజీ మంత్రి వాకిట సునీత లక్ష్మారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ బాగుండాలని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో వెలగాలని ఈ సంవత్సరం ప్రతి ఒకరు అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని మీకు ఎల్లప్పుడూ నా సపోర్ట్ ఉంటుందని ప్రజలు ఎల్లప్పుడు సుఖ శాంతులతో ఉన్నప్పుడే రాష్ట్రం బాగుంటుందని ఆమె తెలపడం జరిగింది అదేవిధంగా జిన్నారం మండలనాయకులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి భోజి రెడ్డి నరసింహారెడ్డి మంద రమేష్ శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్ రాఘవేందర్ రెడ్డి ఏర్పుల లింగం బ్రహ్మాం దర్ గౌడ్ సంజీవ పవన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# అప్పన్న అలంకరణలు అపురూపం

### సింహాద్రినాథుడు అత్యంత మహిమాన్వితుడు

### క్యాలెండర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

మద్దిలపాలెం జనవరి 1 : ప్రపంచంలోనే వరాహ నారసింహ అవతారాల తో కూడిన సింహాద్రినాథుడు అత్యంత మహిమాన్వితుడని ఏపీ బీజేపీ చీఫ్ పివిఎన్ మాధవ్ అన్నారు.. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు.. ప్రత్యేక ఆహ్వానితులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు

ప్రతి ఏటా మాదిరిగానే రూపకల్పన చేసిన వార్షిక 2026 క్యాలెండర్ ను నూతన సంవత్సరం పురస్కరించుకొని గురువారం మాధవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మద్దిలపాలెంలోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ ఏడాది పొడవునా దేవస్థానంలో జరిగే ఉత్సవాలు వాటి అలంకరణలు క్యాలెండర్ లో పొందుపరచడం అభినందనీయమన్నారు.. ఇటువంటి క్యాలెండర్ ల వల్ల ప్రజల్లో మరింత ఆధ్యాత్మిక భక్తి భావం పెరుగుతుందన్నారు.. అలాగే ప్రతి ఒక్కరూ నిత్యం స్వామిని ఈ ఫోటోలు ద్వారా ఆరాధించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు.. ఉత్తరాంధ్ర ప్రజలకు సింహాద్రినాథుడు ఇలవేల్పు అని ..కూటమి ప్రభుత్వ హయాంలో సింహాచలం మరింతగా అభివ ృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే భక్తుల కోసం దేవస్థానం అన్ని విధాల ఏర్పాట్లు



చేస్తుందన్నారు.... ఈ సందఠరేగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాచలంలో జన్మించిన తనకు స్వామిని నిత్యం సేవించుకోవడం తన పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నట్లు చెప్పారు.. అలాగే ప్రతి ఏటా అప్పన్న అలంకరణలతో కూడిన క్యాలెండర్ రూపకల్పన చేసి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అనంతరంమాధవ్ ను గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..




## నైపుణ్యంలో సత్తా చాటిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు

విశాఖపట్నం, నవతరం : సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో డిసెంబరు 29న విజయవాడలో రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి 10 రకాల వ ృత్తులలో 260 ప్రాజెక్టులు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. పోటీల ముగింపు సందఠరేగా, వ ృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులు తమ స ృజనాత్మకతను చాటుకున్నారు. ఈ పోటీల్లో విశాఖ, గోపాలపట్నం బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఎం.ఉపాసన, టి.మౌనిక, వై.జ్యోతి, వై.లక్ష్మీనారాయణీలు ప్రథమ స్థానాన్ని సాధించి తమ సత్తాను చాటుకున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ప్రతినిధులు విద్యార్థునిలకు రూ.25వేలు నగదు బహుమతులతో పాటు పతకాలను కూడా అందజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాలు పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.స్వర?లత గురువారం విడుదల చేసిన ప్రకటనలోని పేర్కొన్నారు. ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు క ృతజ్ఞతలు తెలిపారు.

# జోష్‌తో స్వాగతం.. నయా సంతోషం!

**నూతన ఆంగ్ల సంవత్సరానికి ఆత్మీయ స్వాగతం**

**ప్రజా ప్రతినిధులు, నేతలకు ప్రముఖుల శుభాకాంక్షలు**

**పలాస ఎమ్మెల్యే ' గౌతు' మాజీ మంత్రి ' డాక్టర్ అప్పలరాజు**

**' మున్సిపల్ చైర్మన్ ' బల్ల గిరిబాబు '**

**ప్రముఖ సామాజికవేత్త ' దువ్వాడ బాబా ' నివాసాలకు శుభాకాంక్షలు తెలిపేందుకుపోటీపడిన అభిమానులు**









నవతరం: పలాస: నూతన సంవత్సరం సందరరేగా గురువారం పలాస నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పలాస- కాశిబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు, ప్రముఖ న్యాయవాది, పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ ( బాబా) లకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. పట్నంలో నూతన సంవత్సర వేడుకలు ఆత్మీయ వాతావరణం లో జరిగాయి. నూతన సంవత్సరానికి పలాస నియోజకవర్గ ప్రజలు సరికొత్తగా స్వాగతం పలికారు. 2026 ఏడాదికి గ్రాండ్ వెల్కమ్ చెబుతూ వేడుకలు చేసుకున్నారు. స్నేహితులు, బంధుమిత్రులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, మహిళలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఇంట పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నియోజకవర్గ నలుమూలల నుంచి కూటమి పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. డాక్టర్ అప్పలరాజు నివాసం వద్ద... రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాసం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు డాక్టర్ అప్పలరాజు కు తెలిపేందుకు పలాస నియోజకవర్గం నలుమూలలతో పాటు ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా డాక్టర్ అప్పలరాజు వైయస్సార్సీపి నేతలు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేళ ఆయురారోగ్య , సకల సంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఈసారి అనూహ్యంగా పలాస- కాశిబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు నివాసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. తొలుత మున్సిపల్ కమిషనర్ ఐ. శ్రీనివాస రావు తో పాటుఅధికారులు, ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆర్టీసీ ఎన్ఎంయూ యూనియన్ నేతలు, ఆంజనేయ ట్రాలీ రిక్షా యూనియన్ నేతలు, టైల్స్ నిర్మాణ సంఘం కార్మికులు, ఆటో రిక్షా యూనియన్ సభ్యులు, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలు డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులు , తాపీ మేస్త్రి సంఘం నేతలు, పలాస- కాశిబుగ్గ జీడి పరిశ్రమ యాజమాన్య సంఘాలు, న్యాయవాదులు, పలు కార్మిక సంఘాలు, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులు , వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న తటస్థ వాదులు కూడా భారీ సంఖ్యలో బల్ల గిరిబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. అలాగే ప్రముఖ న్యాయవాది, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్, సామాజిక వేత్త దువ్వాడ శ్రీధర్ ( బాబా) నివాసం వద్ద కూడా వేలాదిమంది అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఆయన జరుపుకున్నారు. ముఖ్యంగా పలాస రూరల్ మండలం తో పాటు స్థానిక మున్సిపాలిటీ, వజ్రపు కొత్తూరు, మందస మండలాల నుంచి భారీగా అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చారు. వారందరికీ ఆయన అల్పాహార విందు ఏర్పాటు చేశారు. టిడిపి నేత, సీనియర్ కౌన్సిలర్, కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ నివాసం వద్ద కూడా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు పట్టణ ప్రముఖులతో పాటు, పలు కార్మిక సంఘాల నేతలు, ఉద్యోగులు, అభిమానులు అసంఖ్యాకంగా తరలివచ్చారు. పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నేత, కార్మిక సంఘాల నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖుల్లో వైఎస్ఆర్ సీపీకి చెందిన వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి క ృష? యాదవ్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, వజ్రపు కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్ కుమార్, వైయస్సార్సీపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైఎస్ఆర్సిపి నేతలు పైల చిట్టిబాబు, సొర్ర ఢిల్లేశ్వర్ రావు, అగ్గున సూర్యారావు, అందాల శేషగిరి, కర్రీ గోపాల్, సేనాపతి కిషోర్, బత్తిన లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, వైసిపి పలాస పట్టణ నేతలు బడగల బాలయ్య, సనపల సింహాచలం, గౌరీ త్యాడి, నర్తు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిలో మరో కొత్త జిల్లా?

## రంగారెడ్డి రెండు జిల్లాలుగా ఏర్పాటు!

**గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం సన్నాహాలు**

**హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలు మార్చేందుకు వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు**

**అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్**




హైదరాబాద్, జనవరి 1,నవతరం: హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం.

హైదరాబాద్ జిల్లాలో మార్పులు, చేర్పులు : హైదరాబాద్ జిల్లాలో పలు మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ఈ జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్గిరి ప్రాంతంలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాదా మున్సిపల్ కార్పొరేషన్) పరిధి ఎంత వరకు ఉంటుందో అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానున్నట్లుగా తెలుస్తోంది.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్ : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంతవరకు విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర?యం తీసుకోలేదు.

### రంగారెడ్డి పరిధిలో మార్పులు

రంగారెడ్డి జిల్లా పరిధి విస్త ృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. జనగణన(సెన్సస్)-2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి చివరలోపు పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వెల్లడించారు.

జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు : హైదరాబాద్ మహానగరం బ ృహత్ నగరంగా మారిందనే విషయం తెలిసిందే. ఈ జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మొత్తం తంతు పూర్తి చేసింది. ఔటర్ రింగ్ రోడ్డును(ఓఆర్ఆర్) ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్ఎంసీలో(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్ మహానగర సరిహద్దులు అనేవి ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాయి.



## అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

విశాఖపట్నం, నవ తరం : జీవీఎంసీ 33వ వార్డులోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఉదయం అట్టహాసంగా జరిగాయి. పార్టీ వార్డు అధ్యక్షుడు కర్రి నీలకంఠం ,నాయకులు, కార్యకర్తల కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందరరేగా కర్రి నీలకంఠం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరం పాలనా పరంగా, అభివ ృద్ధి పరంగా గుర్తుండిపోయే ఏడాదిగా నిలుస్తుందన్నారు. నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే సీఎం చంద్రబాబు ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది కూడా వార్డులోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క ృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనంత కుమారి, వాసు, దేవరాజు, రాంబాబు, దుర్గారావు, క ృష?వేణి, తిరుమలరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, రాణి, సరస్వతి, గోవిందమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.



## స్విట్జర్లాండ్‌లో న్యూఇయర్ పార్టీలో విషాదం

**బార్‌లో పేలుడు, 40 మంది మృతి**

**క్రాన్స్ మోంటానా స్కీ రిసార్ట్‌లో ఘోర సంఘటన**

**ప్రమాద సమయంలో బార్‌లో 100 మందికి పైగా ప్రజలు**

హైదరాబాద్, జనవరి 1, 2026:స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానా (జత్రీఖఅం వీశీత్ఖఋఖ) స్కీ రిసార్ట్ పట్టణంలో న్యూఇయర్ పార్టీ వేడుకలలో భారీ విషాదం చోటు చేసుకుంది. స్థానిక మీడియా నివేదికల ప్రకారం, లే కాన్స్టెలేషన్ అనే బార్‌లో గురువారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో పేలుడు సంభవించింది, ఈ ఘటనలో ఇప్పటి వరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్రమాద సమయంలో బార్‌లో సుమారు 100 మందికిపైగా వ్యక్తులు ఉన్నారు. పేలుడు తరువాత భారీ మంటలు వ్యాపించడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన సహాయక చర్యలకు దిగారు.స్థానిక తీవంఎబవ్ ఋఎం ప్రైశిక్నంగా చాలా బాధితులను బయటకు తీర్చారు. అయితే, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘోర సంఘటన కొత్త ఏడాది మొదట్లో అనేక కుటుంబాల్లో విషాదాన్ని కలిగించింది.ప్రాంతీయ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది మిలితంగా పనిచేస్తూ మరిన్ని ప్రాణాలను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇప్పటివరకు 40 మంది మృతుల సంఖ్య ప్రకటించబడినప్పటికీ, మిగిలిన 60 మందిపై పరిస్థితి ఇంకా తెలియడం లేదని రిపోర్ట్.ఈ ఘోర ఘటన కారణాలు ఇంకా స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# చల్లని పొదరిల్లు





మధ్యలో ఓ నాలుగు రోజులు వానలు దంచికొట్టాయి. వాతావరణం కొంత చల్లగా అనిపించింది. మళ్లీ ఎండలు ముదురుతున్నాయి. వేసవి తీవ్రత తెలిసివస్తున్నది. బయట వాతావరణం ఎలా ఉన్నా.. ఇంటికొచ్చాక అయినా చల్లగా అనిపించకపోతే.. నరకమే. చల్లదనం అనేది కొంతవరకు మనసుకు సంబంధించిన వ్యవహారం కూడా. ఎరుపు, నీలం, గోధుమ.. తదితర ముదురు వన్నెలు మనమనసును బెదరగొడతాయి. గోడలకు లేత వర్ణాలనే ఎంచుకోవాలి. ఆ చల్లని రంగుల మధ్య సముద్రతీరంలో ఉన్న అనుభూతి పొందుతాం. మినీ ఫౌంటెన్‌ను గది అలంకరణలో భాగం చేసుకోండి. ఆ జల్లుల చల్లదనాన్ని ఆస్వాదిస్తూ కాసేపు ఎండవేడిని మరిచిపోండి. కొన్ని అత్తర్లు చల్లని అనుభూతిని ఇస్తాయి. ఇంకొన్ని ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఉదాహరణకు పెప్పర్‌మింట్ ఆయిల్‌కు చల్లదనపు గుబాళింపులు పంచే గుణం ఉంది. సాధ్యమైనంత వరకు కాటన్, లినెన్ వస్త్రాలనే ధరించాలి. వాటికి శ్వాసించే గుణం ఉంటుంది. కాబట్టే, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేయవు. కర్టెన్లు, బెడ్‌షీట్స్, దుప్పట్లు.. దేనికైనా జై కాటన్ అనాల్సిందే. సింథటిక్ మెటీరియల్ వాతావరణంలో వేడిని సృష్టిస్తుంది. మన ఇంట్లో ఎయిర్ కండిషనర్ ఏ వైపున పెట్టామన్నదీ ముఖ్యమే. ఏసీని పడమర, ఉత్తర భాగాల్లో బిగించాలి. అప్పుడే గాలి సమంగా విస్తరిస్తుంది. గృహాలంకరణలో మొక్కలను కూడా భాగం చేయండి. తూర్పు, ఉత్తరం, ఈశాన్యం.. కుండీలు ఉంచేందుకు అనువైన ప్రదేశాలు.



# ఎల్లో కలర్ వాటర్ మిలన్!

కరీంనగర్, ఏప్రిల్ 17 : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు రైతులు అరుదైన ఎల్లో వాటర్ మిలన్ పండిస్తున్నారు. కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన మంద రాధ, తిరుపతి రైతు దంపతులు కొన్నేండ్లుగా సాగు చేస్తున్నారు. ఈ సారి కూడా నాలుగు ఎకరాల్లో పంట వేయగా ఎకరాకు సుమారు 15 టన్నుల దిగుబడి వస్తున్నట్టు రైతు మంద రాధ తెలిపారు. కిలోకు రూ. 20 చొప్పున రిలయన్స్, ఫ్యూర్ నేచర్, మోర్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు కొనుగోలు చేసుకుంటున్నారు. పైన పసుపు రంగులో కనిపించే ఈ కాయ లోపల ఎరుపు రంగులో ఉంటుంది. చూడగానే తినాలనిపించేలా, చాలా రుచిగా కూడా ఉంటుంది. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్లకు చెందిన బండారి వెంకటేశ్ కూడా ఈ రకం వాటర్ మిలన్ పండించారు. కిలో రూ.40 చొప్పున జగిత్యాలలో విక్రయిస్తున్నారు.



# ఫ్రిజ్‌లో పెట్టి తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారం ఎంత వరకూ మంచిది. చల్లదనం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుంది అంటారు కదా! కూర, పప్పులాంటివి కూడా ఫ్రిజ్‌లో పెట్టుకుని మరుసటి రోజు తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుందన్నమాట నిజమే. అయితే రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేందుకు, వాటిని తీసి మళ్లీ తినేందుకు కొన్ని ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా, ఫ్రిజ్‌లో పెట్టిన ఏ పదార్థాన్ని అయినా బయటికి తీశాక.. గది ఉష్ణోగ్రతకు వచ్చేదాకా ఉంచి.. ఆ తర్వాతే వినియోగించాలి. దీన్ని ఇంగ్లిష్‌లో 'తావింగ్' అంటాం. పప్పు, కూరల్లాంటి వండిన పదార్థాలను నిల్వ చేయాలి అనుకుంటే.. వండిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అలా అయితేనే దాదాపు 48 గంటల వరకూ పాడవకుండా ఉంటాయి. రెండు గంటల తర్వాత నుంచీ వండిన పదార్థాల్లో బ్యాక్టీరియా పెరుగుదల మొదలవుతుంది. అదే వండని మాంసాన్ని నిలువ చేయాలంటే మాత్రం డీప్‌ఫ్రిజ్ ఉపయోగించాలి. అందులో ఉంచి ఫ్రీజర్ ఆన్ చేస్తే మాంసం రెండు రోజుల దాకా నిలువ ఉంటుంది. పండ్లూ, కూరగాయల్లాంటివి వారం నుంచి పది రోజుల దాకా పాడవకుండా ఉంటాయి. ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ప్రకారం ఉడికించిన ఏ పదార్థాన్ని అయినా.. ఎలాంటి వాతావరణంలో నిల్వ చేసినా.. గరిష్ఠంగా వారం రోజుల వరకు మాత్రమే తినాలి. అలాగే స్ట్రాబెర్రీలు, ములక్కాడలాంటి వాటిని గడ్డ కట్టించి మూడు, నాలుగు నెలలకుపైగా నిలువ ఉంచుతారు. అయితే అప్పటికప్పుడు తినే ఆహార పదార్థాలతో పోలిస్తే రోజుల తరబడి నిల్వ ఉంచిన వాటిలోని పోషక విలువలు సన్నగిల్లుతాయి. ఆస్తమా, సైనసైటిస్, శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మాత్రం ఆరోగ్య కారణాల రీత్యా నిలువ ఆహారానికి దూరంగా ఉండాలి. తాజా పదార్థాలను మాత్రమే తినడం మంచిది.

# విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి..

%మనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.



# రోగాల షేక్

ఎర్రటి ఎండలో కాస్తంత దూరం నడవగానే చెమటలు కారిపోతాయి. తీవ్రంగా అలసిపోతాం. దాహమేస్తుంది. ఆ సమయంలో నోరూరించే మిల్క్‌షేక్ కనిపిస్తే? మరో ఆలోచన లేకుండా లాగించేస్తాం. కమ్మకమ్మని.. చిక్కచిక్కని.. మిల్క్‌షేక్‌ను ఏ సీజన్‌లో అయినా కాదనలేం. బాదం, బనానా, మ్యాంగో, స్ట్రాబెర్రీ.. ఇలా రకరకాల షేక్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. నోటికి కాస్త రుచిగా అనిపించినా, వీటివల్ల ఆరోగ్యానికి చేటే అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వీటి కంటే పండ్లరసాలే మేలని సూచిస్తున్నారు.చాలామంది మిల్క్‌షేక్ అనగానే స్వచ్ఛమైన పాలు, పండ్లతో చేస్తారనుకుంటారు. నిజానికి అవేవీ అసలు పండ్లు కాదు. రుచి కోసం రసాయన ఫ్లేవర్స్ కలుపుతారంతే. నిజమైన పాలు, పండ్లు వాడినా కూడా.. ఈ కాంబినేషన్ సరికాదని చెబుతున్నది ఆయుర్వేదం. దీనివల్ల ఎన్నో జీర్ణ సంబంధ రుగ్మతలకు అవకాశం ఇచ్చినట్టే. గ్యాస్ట్రిక్ సమస్య, వికారం, ఎసిడిటీ, ఛాతీలో మంటతోపాటు పేగు సంబంధ వ్యాధులకు మిల్క్ షేక్స్ కారణం అవుతున్నాయట. అందులోనూ బనానా మిల్క్ షేక్స్ సైనస్ గ్రంథులపై ప్రభావం చూపుతాయట. మ్యాంగో మిల్క్‌షేక్ పేగు సమస్యలకు కారణం అవుతుందట. తయారీ సమయంలో కల్తీ నీళ్లు వాడినట్టయితే.. మరిన్ని రోగాలను పుచ్చుకున్నట్టే. కాబట్టి, జాగ్రత్త!





# పండంటి గోళ్లు

గోళ్లరంగు నెయిల్ ఆర్ట్‌గా మారి చాలా కాలమైంది. ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో పరిగెత్తే ఫ్యాషన్‌కి పిల్లకాలువలా తయారైంది. ఇప్పుడు చెర్రీపండ్ల అందాన్నీ సంతరించుకుని సరికొత్తగా ముస్తాబవుతున్నది. ఇన్‌స్టాగ్రామ్ సహా చాలా సోషల్ మీడియా మాధ్యమాల్లో బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్లంతా 'చెర్రీ నెయిల్స్'కే ఓటేస్తున్నారు. ఆకుపచ్చ ఆకులు, తొడిమెలతో ఎర్రటి చెర్రీ పండ్లు గోళ్ల మీద మెరుస్తు న్నాయి. మావీ పండంటి గోళ్లే అనిపించుకోవాలంటే ఈ ట్రెండ్ ఫాలో కావాల్సిందే!



# కన్నీళ్లను తుడిచిందెవరు?

మునుగోడు ఎన్నికల్లో మునిగేది ఎవరు? తేలేది ఎవరు? అని రాష్ట్రమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న సందర్భం.ఓటు మాకే వేయాలంటే, మాకే వేయాలని మునుగోడు ప్రజలకు విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఉత్కంఠలు, కీలక రాజకీయ మలుపుల మధ్య నిజాల్ని అబద్ధాలుగా, అసత్యాలను సత్యాలుగా చేసే టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలన్నీ మునుగోడు నియోజకవర్గంలో ఏ బజారులో చూసినా, ఏ వీధిలో చూసినా కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయాల్లో ఎవరికి ఓటు వేయాలి? అన్నది నిర్ణయించుకునే ముందు ఏ పార్టీ మునుగోడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిందో తెలుసుకోవాలి. నల్గొండ జిల్లాలో, మునుగోడు ప్రాంతంలో ఫ్లోరోసిస్ భూతం ఎన్ని రూపాల్లో ప్రజలను ఇబ్బంది పెట్టిందో, ఆ ప్రాంతానికి ఎంత నరకం చూపిందో, మనుషుల్లోని జవజీవాలను, మట్టిలోని సారాన్ని పీల్చేసుకొని ఎందరు మనుషుల ప్రాణాలను గుంజిందో, పంటలను చంపిందో.. విముక్తి ఎప్పుడని కాలమే కళ్లల్లో వొత్తులేసుకొని ఎదురుచూసిందో కదా! నల్గొండ జిల్లాలో నీళ్లందని దుక్కులు, గుక్కెడు నీళ్లు దొరకక గొంతెండిన వైనాలు ఎన్నెన్నో. మంచి నీళ్ల కోసం మూడు నాలుగు రోజులు ఎదురుచూసి ఊరంతా వంతులవారీగా బిందెలతో క్యూలు కట్టిన దృశ్యాలెన్నో కదా. మనిషి రూపంలో ఉండి అవయవాలన్నీ దెబ్బ తిని, పళ్ళు గార బట్టి, దేహాలు వంకర్లు కొంకర్లు తిరిగిపోయి అంగవైకల్యాలతో జీవితాంతం అల్లాడుతూ ఎత్తు పెరగక మరుగుజ్జులుగా మారిపోయిన దుఃఖ గాథలు ఎన్నెన్నో. ఆ కన్నీటి కథలను దినపత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూసి ప్రపంచం నివ్వెరపోయింది కానీ ఆనాటి పాలకులు మాత్రం కనికరం చూపలేదు. అటు ప్రకాశం, ఇటు నల్లగొండ జిల్లాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరోసిస్ నిండి ఉన్న ప్రాంతాలని ఆరోగ్య సంస్థలు ప్రకటించాయి. జలసాధన సమితి ఉద్భవించింది. దుశ్చర్ల సత్యనారాయణ తన ఉద్యోగాన్ని వదిలిపెట్టి జల ఉద్యమ సాధకుడై సాగాడు. డాక్టర్ రాజారెడ్డి లాంటి సామాజిక వైద్యులు ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతాలకు వచ్చి తపన పడ్డారు. ఫ్లోరోసిస్ విషాన్ని పారద్రోలి గంగమ్మను ఈ నేల మీద ప్రవహింపజేసే పరమశివుని కోసం ఈ ప్రాంతం ఎదురుచూసింది. దశాబ్దాల తరబడి కృంగి కృశించిపోయిన ఈ దుర్భిక్ష ప్రాంతాలపైన నాటి నాయకులు కుప్పలు తెప్పలుగా ఓట్ల కోసం, సీట్ల కోసం వాగ్దానాల వర్షాలు కురిపించారు. కానీ సమస్యలను పరిష్కరించలేదు. ఈ అత్యాధునిక గ్లోబల్, మహా గొప్ప ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు కూడా ఇటువంటి దారుణమైన



పరిస్థితిని మునుగోడు ప్రాంతం ఎదుర్కొంది. ఆ నాయకులు అప్పుడేం మాట్లాడారు? ఇప్పుడేం మాట్లాడుతున్నారు? ఒక్కసారి మననం చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాదయాత్ర చేసుకుంటూ నల్లగొండ జిల్లాకు, మునుగోడు ప్రాం తానికి వచ్చి ఇక్కడి ప్రజల బాధలను చూసి కన్నీరు మున్నీరైన కల్వకుంట్ల చంద్రశేఖర రావు 'చూడు చూడు నల్లగొండ%ూ% గుండె మీద ఫ్లోరైడ్ బండ' అంటూ దుఃఖంతో స్వ యంగా పాట రాశాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటేనే ఫ్లోరోసిస్‌కు విరుగుడు అని గర్జించాడు. కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోబోతున్న ఈ తరం యువతరం ఈ విషయాలపై దృష్టి పెట్టాలి. మీ వూరి వాళ్లు మంచి వయసులో కుక్కి మంచంలో పడి ఎందుకు నవిసింర్రో, పంటలు పండక, మంచినీళ్లు కూడా దొరకక మన తల్లులు కోసుల్ల కొద్ది నడిచి కన్నీళ్లతో ఎట్లా కాలం వెళ్లదీశారో ఈ తరం తెలుసుకోవాలి. ప్రపంచ చరిత్ర, దేశ చరిత్ర, దేశ దేశాల పోరాటాలను పరీక్షల కోసం చదవడం మాత్రమే కాదు. నీ ఊరి చరిత్రను నీ ప్రాంత చరిత్రను ఒక్కసారి వెనుతిరిగి 40 ఏండ్లుగా, నీళ్ల కోసం, సరైన వైద్యం కోసం తమ బిడ్డలకు మంచి చదువు కోసం మన అయ్యలు, అమ్మలు, తాతలు, ముత్తాతలు ఎంతెంత ఇబ్బందులు పడ్డరో, ఈనాటి ఒక మంచి స్థితి కోసం అదే నేలలో ఎన్నెన్ని పోరాటాలు చేశారో ఓ యువకులారా!! ఓ నవతరం శక్తులారా!! ఒక్కసారి మీ వూరి చరిత్రను మీరు తెలుసుకోండి. మీ పూర్వీకులు పడ్డ బాధలు చూడండి. మీ వూర్లలో ఇప్పటికీ కనిపిస్తున్న అమరుల స్తూపాలను చూడండి. వాళ్లెందుకు ఈ నేల కోసం పోరాడారో? ఎందుకు అసువులు బాసారో? వాళ్లు ఏం కలలు కన్నారో? ఒక్కసారి తెలుసుకోండి. మీ వూర్లలో గత నాలుగు దశాబ్దాల క్రితం పరిస్థితులు ఎట్లుండె? మీ వూర్లో పెద్దలనడిగి సమగ్రంగా విషయాలు తెలుసుకోండి. అప్పుడు మాత్రమే మీకు వాస్తవాలు తెలుస్తాయి. ఆనాడు మన వూర్లలో అవ్వలు, అయ్యలు ఎందుకు మహత్తర వీర తెలంగాణ పోరాటంలోకి దూకారో తెలుస్తది. ఆనాడు 1969 తొలి దశ పోరాటం, 2001 ఏప్రిల్ 27 నుంచి ఒక మహెూద్యమంగా కదిలిన మలిదశ పోరాటాలలో తమ తమ వూర్లల్లో ఏం జరిగిందో ఈ తరం తప్పక తెలుసుకొని తీరాలి. ఈ అధ్యయనాలు లేకపోతే నీళ్ల కోసం మునుగోడు ఎట్లా కన్నీళ్లు పెట్టుకుందో తెలియదు. ఇప్పుడు మీ ఇళ్ల ముందుకు, మీ ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు ఎట్లా వచ్చాయో తెలుసుకోవాలంటే చరిత్ర పేజీలు తిరగేయాలి. మిషన్ కాకతీయతో మీ వూరి చెరువులెట్లా నిండాయో చూడటమే కాకుండా ఇదే చెరువును కాస్త కాలాన్ని వెనక్కి జరిపి చూస్తే ఎండి నెర్రెలు బారి తుమ్మలతోపుగా కనిపిస్తది. ఈ మార్పును గమనించాలి. లేకపోతే ఇప్పుడు ఓట్ల కోసం ఏది బడితే అది మాట్లాడే వాళ్ల మాటలే నిజమనుకుంటారు. కులం పేరుతో మతం పేరుతో అబద్ధాలనే ప్రచారం చేసి రెచ్చగొట్టే కుల మత శక్తుల మాటలనే నమ్ముతరు. మార్పు కోసం నిలిచిన వారిని మరిపించి మతాన్ని, కులాన్ని రెచ్చగొట్టే వారి నుంచి సమాజాన్ని రక్షించుకోవాలంటే యువ శక్తులే ఈ పనికి పూనుకోవాలి. మిషన్ భగీరథ మన చౌటుప్పల్ నుంచే ఎందుకు మొదలైంది అన్నది అవగతం చేసుకోవాలి. మన మునుగోడు నుంచి మొదలైన మిషన్ భగీరథ పథకం తెలంగాణలో ఇంటింటికి నల్లా నీళ్లలాగా ఎట్లా మారిందో అవగాహన చేసుకోకపోతే మార్కెట్లో సరుకుల్లాగా అమ్ముతున్న అబద్ధాలే నిజం అనుకునే ప్రమాదం ఉంది. మొదట సమాజాన్ని ఈ ప్రమాదం నుంచి కాపాడకపోతే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది.



# పల్లెలే పట్టుగొమ్మలు

దేశాన్ని పునర్నిర్మించుకోవాలంటే అట్టడుగుస్థాయి నుంచి బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలని మహాత్మా గాంధీజీ అన్నారు. గ్రామస్థాయి నుంచే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన భావించారు. ముఖ్యంగా గ్రామ పరిపాలనలో వికేంద్రీకరణ జరిగితేనే గ్రామాల ప్రగతి విరాజిల్లుతుందని గాంధీజీ బలంగా నమ్మారు. నాడు మహాత్మాగాంధీ అన్న మాటలు నేడు తెలంగాణలో ఆవిష్కృతమవుతున్నాయి. ఫలితంగా గాంధీ మార్గంలోనే తెలంగాణలో గ్రామీణ పరిపాలన కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొనసాగుతున్న దార్శనిక పాలనకు పలురంగాల్లో కేంద్రం ఏటా ప్రకటిస్తున్న అవార్డులే గీటురాయిగా నిలుస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ అనంతరం రాష్ట్రంలోని గ్రామాలు ఊహించనివిధంగా మార్పు చెందాయి. ముఖ్యంగా నెర్రెలు బారిన బీడు భూములు ఇప్పుడు పచ్చగా కళకళలాడుతున్నాయి. 1.34 కోట్ల ఎకరాల్లో రైతులు తమ భూములను సాగు చేస్తున్నారు. ఇది సీఎం కేసీఆర్ దార్శనిక పాలన వల్లే సాధ్యమైంది. కాగా, గత ఐదేండ్లలో తెలంగాణ రాష్ట్రం 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా అవతరించింది. రాష్ట్రంలో వ్యవసాయరంగం పురోగతి చెందిన కారణంగా వ్యవసాయానుబంధ రంగాలకు సైతం ప్రాధాన్యం పెరిగింది. ఫలితంగా కులవృత్తులపై ఆధారపడేవారికి నేడు చేతినిండా పని దొరుకుతున్నది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె ప్రగతి' కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రకటించే 'పల్లె ప్రగతి' అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలుస్తున్నది. ప్రధానంగా ప్రతి గ్రామపంచాయతీకి 'ట్రాక్టర్', 'ట్రాలీ', 'ట్యాంకర్', 'వైకుంఠధామం', 'డంపింగ్‌యార్డ్', 'నర్సరీ', 'పల్లె ప్రకృతి వనం' వంటి సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. గ్రామీణ ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా అందుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సమగ్రాభివృద్ధికి ప్రతి నెల రూ.227.50 కోట్లు గ్రాంట్లుగా విడుదల చేస్తున్నది. వీటిలో గ్రామ పంచాయతీలకు రూ.210.44 కోట్లు, మండల పరిషత్‌లకు రూ.11.37 కోట్లు, జిల్లా పరిషత్‌లకు రూ.5.69 కోట్లు అందుతున్నాయి. ఈ నిధులతో అభివృద్ధి పనులు సాఫీగా సాగుతున్నాయి. దీనిఫలితంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ 'సన్సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన' కింద పది ఉత్తమ గ్రామాలను ప్రకటించింది. అందులో తెలంగాణ నుంచే ఏడు గ్రామాలుండటం అభినందనీయం. అలాగే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రకటించిన వార్షిక అవార్డుల్లోనూ 19 గ్రామాలు జాతీయ అవార్డులను కైవసం చేసుకున్నాయి. గతంలో కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామం 'సన్సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన' కింద మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నది. సిరిసిల్ల ఉత్తమ జిల్లా పరిషత్ అవార్డును, చందాపూర్, వనపర్తి-బాల స్నేహపూర్వక గ్రామ పంచాయతీ అవార్డు (2020-21) గెలుచుకున్నది. ఉత్తమ జిల్లా పరిషత్ అవార్డు సిరిసిల్ల, ఉత్తమ మండలాలుగా పర్వతగిరి (వరంగల్), పెద్దపల్లి, తిరుమలగిరి (సూర్యాపేట), కొడిమ్యాల (జగిత్యాల) నిలిచాయి. అంటే 'పల్లె ప్రగతి'లో భాగంగా పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. దీని ఫలితంగా తెలంగాణ గ్రామ పంచాయతీలకు 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సశక్తికరణ్ పురస్కార్', 'చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ అవార్డు', 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అవార్డు', 'నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారం' అనే నాలుగు విభాగాల కింద అవార్డులు రావడం తెలంగాణ సర్కారు పనితీరుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి సైతం బడ్జెట్‌లో పెద్దపీట వేస్తున్నది. ప్రభుత్వం ప్రవేశపెట్టే మొత్తం బడ్జెట్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణాభివృద్ధికి రూ.8,557 కోట్లను కేటాయించింది. ఇది గత ఏడాదిలో గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధుల కంటే 18 శాతం అధికం. అందులో ఏకంగా రూ.1,460 కోట్లు 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ' పనులకు కేటాయించడం గొప్ప విషయం. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు అధికారులు, ప్రజల సహకారం కూడా అవసరం. ఆ దిశగా రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెంది మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆశిద్దాం.

# దేశాన్ని కాపాడుకుందాం



నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులు దారుణంగా దిగజారుతున్నాయి. మన్ కీ బాత్, మేక్ ఇన్ ఇండియా, ఒకే దేశం ఒకే పన్ను, ఒకే విధానం నినాదాలతో ప్రజలకు కుచ్చుటోపీ పెడుతున్నారు. ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదు. కానీ ఇవేమీ పట్టించుకోని బీజేపీ, దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి వడివడిగా అడుగులు వేస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నప్పటికీ కొత్తదనం లేకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ధ్వంసం చేస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పేరుతో కంపెనీలను తెగనమ్ముతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి ధరలు అడ్డగోలుగా పెంచి పేద ప్రజల కొనుగోలు శక్తిని హరిస్తున్నది. గుజరాత్ నుంచి ప్రారంభమైన మోదీ కాషాయీకరణ విధానం దేశమంతా విస్తరింపజేయడమే లక్ష్యంగా బీజేపీ సాగుతున్నది. అన్ని రాష్ట్రాల్లో అధికారం తమకే చెందాలనే దురుద్దేశంతో ప్రాంతీయపార్టీలు, జాతీయ పార్టీలు అని తేడా లేకుండా బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్నచోట ప్రభుత్వంలో చిచ్చుపెడుతున్నది. అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నది. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అధికార సాధనే లక్ష్యంగా చాలా సీరియస్‌గా పావులు కదుపుతున్నది. భారతదేశాన్ని కాస్తా హిందూ దేశంగా మార్చాలనే దురుద్దేశపూరిత ఆలోచన బీజేపీలో ఉన్నది. ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తున్నది. వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేపిస్తూ రాజకీయ ప్రభావాన్ని తగ్గిస్తున్నది. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ మరోసారి అధికారంలోకి వస్తే మరింత రెచ్చిపోయే ప్రమాదం పొంచివున్నది. బీజేపీ దూకుడును అడ్డుకోవడానికి ప్రతిపక్షపార్టీలు కూడా దూకుడుగానేవ్యవహరిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమ ఉనికిని నిలబెట్టుకుంటున్నాయి. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. అయితే ప్రాంతీయ పార్టీల అధికారాన్ని కూల్చే ప్రయత్నంలో బీజేపీ ఉన్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సీపీఐ పని చేస్తున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సులో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నది. బీజేపీతో కలిసి బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీష్‌కుమార్, దానితో విభేదించి ఆర్జేడి, వామపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలకు బీహార్‌ను ఒక ఉదాహరణగా తీసుకొవచ్చు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైగానే సమయం ఉన్నప్పటికీ ఇప్పటినుంచే దేశ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో బీజేపీ వ్యతిరేక కూటమి, అలాగే బీజేపీ, కాంగ్రెస్‌యేతర కూటములపై రకరకాల చర్చలు సాగుతున్నవి. ఇలాంటి పరిస్థితుల్లో వామ పక్షాలు కీలక పాత్ర పోషించాల్సి ఉన్నది. దేశం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత నేపథ్యంలో సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో అక్టోబర్ 14 నుంచి 18 వరకు జరుగనున్నాయి. నిరంకుశ, మతోన్మాద, ఫాసిస్టు బీజేపీని 2024లో గద్దె దింపేందుకు సీపీఐ తన వంతు కర్తవ్యాన్ని జాతీయ రాజకీయాలలో నిర్వహిస్తున్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా, అధికారంలో భాగస్వామి కాకుండా దేశానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను అందించిన చరిత్ర వామపక్షాలది. 2004లో దేశానికి అప్పుడప్పుడే ప్రమాదకారిగా మారుతున్న మితవాద ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఓడించి, యూపీఏ 1 ప్రభుత్వ ఏర్పాటులో వామపక్షాలు కీలక భూమిక పోషించాయి. రానున్న ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న సీపీఐ జాతీయ మహాసభ ద్వారా బీజేపీకి ప్రత్యామ్నాయంగా జాతీయ స్థాయిలో విశాల లౌకిక, ప్రజాతంత్ర , వామపక్ష వేదిక ఏర్పాటుకు రూపకల్పన జరగనున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సుకు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చే ప్రయత్నాలలో భాగంగా బీహార్, కేరళ, తెలంగాణ , తమిళనాడు తదితర రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నాము. ప్రతిపక్ష పార్టీల ఐక్యత కోసం జరిగే ప్రయత్నాలకు ఈ మహాసభ ఒక వేదిక కానున్నది.

# సంస్కరణలు అవసరం

దేశంలో అవినీతి, అక్రమాలను అరికట్టడం కేంద్ర దర్యాప్తు సంస్థల బాధ్యత. శాంతి భద్రతలను నెలకొల్పడం పోలీస్ వ్యవస్థ, రక్షణ సంస్థల బాధ్యత. వాటిని ప్రారంభించిన ఉద్దేశం కూడా అదే. కానీ ఇటీవల ఈ సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని విమర్శలు వస్తున్నాయి. ఇది వాస్తవమేనని వార్తా కథనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు, పోలీస్ సంస్థల పనితీరులో సంస్కరణలు తప్పనిసరిగా మారాయి. ప్రతి దేశంలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి, ఆర్థిక పరమైన, సామాజిక పరమైన నేరాలను అరికట్టడానికి పోలీస్, దర్యాప్తు సంస్థలు అత్యావశ్యకం. కానీ మన దేశంలో నేటికీ బ్రిటిష్ వారి సామ్రాజ్య వాద విధానాలు, పోకడలు, విధి విధానాలు పోలీస్, దర్యాప్తు సంస్థల్లో కొనసాగుతుండటం వల్ల ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదు. ఆయా సంస్థల్లో రాజకీయ నాయకులు, పాలకుల ప్రమేయం ఉండటం వల్ల అవి స్వతంత్రంగా పని చేయలేకపోవడం మరో ప్రధాన లోపం. స్నేహపూరిత పోలీసింగ్ విధానంతో ఇటీవల పోలీస్ వ్యవస్థ ప్రజలకు చేరువ అవుతున్నా, నేటికీ న్యాయం జరగడంలో ఆలస్యం అవుతున్నది. దర్యాప్తు, పోలీస్ సంస్థల్లో సిబ్బంది కొరత ముఖ్యంగా ఫోరెన్సిక్ సిబ్బంది తక్కువగా ఉండటం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం, దోషులను పట్టుకొని శిక్ష విధించడంలో జాప్యం తదితర కారణాల వల్ల బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల పోలీసు వ్యవస్థలతోపాటు సీబీఐ, ఐబీ, ఈడీ, ఎన్ఐఏ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థల్లో సంస్కరణలు వేగవంతం చేయాలి. ఆ దిశగా నూతన చట్టాలు చేయాలి. ఆయా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి తగినంత సిబ్బందిని నియమించాలి. ఆ సంస్థలకు రాజ్యాంగ పరిపుష్టి కల్పించాలి. 2024 నాటికి అన్ని రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)లను ఏర్పాటు చేస్తామని, దేశంలోని అన్ని జిల్లాల్లో ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి పరిశోధన వేగవంతం చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించారు. ఇది అమలైతే నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయం. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయాల వల్ల, జోక్యం వల్ల ఈ సంస్థల ప్రతిష్ట మసకబారుతున్నది. నిజమైన దోషులకు సరైన శిక్ష పడటం లేదు. ప్రత్యర్థులను వేధించడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు ఈ సంస్థలను వాడుకుంటున్నాయి. అందుకే ఈ సంస్థల్లో సంస్కరణలు అనివార్యమయ్యాయి. సత్యమేవ జయతే అనే సూక్తి నిజం అవ్వాలంటే ఈ సంస్కరణలు తప్పనిసరి. దేశ ప్రజలందరికీ సరైన న్యాయం జరగాలంటే, వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవాలంటే, రాజకీయ నాయకులు నిర్భయంగా ప్రజా సేవ చేయాలంటే ఈ సంస్కరణలు వెంటనే అమలు కావాలి. 1963లో కేంద్ర ప్రభుత్వ తీర్మానం ద్వారా సీబీఐ ఏర్పాటైంది. మొదట్లో బాగా పని చేసిన ఆ సంస్థ ఆ తర్వాత సిబ్బంది కొరత, కేసుల భారం, రాజకీయ జోక్యం వల్ల ప్రాభవం కోల్పోయింది. నేటికీ ఆ సంస్థకు రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ, విధి విధానాలు, మౌలిక సదుపాయాలు లేవు. ఎల్.పి.సింగ్ కమిటీ, అనేక పార్లమెంటు కమిటీలు ఈ సంస్థను బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశాయి. కానీ వాటినీ ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. మరో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఐబీ)ని బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేశారు. దీనికీ రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ విధివిధానాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా నేటికీ కల్పించలేదు. ఆధునిక అవసరాలకు, భారత దేశ స్థితిగతులకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్ద లేదు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా, పారదర్శకంగా, ధైర్యంగా పని చేయడానికి అమెరికాలో కాంగ్రెస్నల్ కమిటీలు సూచనలు ఇస్తుంటాయి. బ్రిటన్‌లో దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పని చేయడం కోసం రాజ్యాంగ రక్షణ కల్పించారు. ఇలాంటి సంస్కరణలు మన దేశంలోనూ అమలు చేయాలి. ప్రస్తుతం మన దేశంలో 530 ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఉన్నాయి. వీటిలో 32 ప్రధానమైనవి, 80 ప్రాంతీయమైనవి, మిగిలిన 418 మొబైల్ యూనిట్లు. 140 కోట్ల జనాభా కలిగిన మన దేశ అవసరాలకు ఈ ల్యాబ్స్ సరిపోవు. 2020లో ఏర్పాటు చేసిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీకి తోడుగా మరో మూడు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలి. ఫోరెన్సిక్ సిబ్బందికి ఈ యూనివర్సిటీల్లో శిక్షణ ఇవ్వాలి. నేరాలకు సంబంధించిన చట్టాలపై వారికి అవగాహన కల్పించాలి. కంప్యూటర్ సైన్స్‌లో నైపుణ్యాలు పెంపొందించుకోవడంలో శిక్షణ ఇవ్వాలి. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి, ఐదు సంవత్సరాల లోపు తగినంత తర్ఫీదు ఇవ్వాలి.

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హోదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.

కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ బాంధవ్యాలను నెలకొల్పే ఉమ్మడి అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటిని పెంపొందిద్దాం. సుహృద్భావ వాతావరణం కోరుకుందాం.



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు 'తమది కాని' భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని 'జింగు' స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హారుకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో 'పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా' ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. 'ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో 'సాహిత్యం' లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?' అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. 'మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ' ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన 'హియర్ ద విండ్ సింగ్' నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా 'ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్' నవలకు 'పులిట్జర్' గెలుచుకుంది. 'నేమ్‌సేక్'తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. 'పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ'. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! 'ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం'. తన అసంబద్ధ రచన 'వెయిటింగ్ ఫర్ గోడో' ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చించుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ 'మినిమలిస్ట్' రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ ఎక్కువగా పీల్చకుండా పొదుపుగా వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బం దులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుం డటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్ లెట్లను శుభ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడిపోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయతీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు రాకెట్ పంపినప్పుడు అంతకన్నా తక్కువ ఖర్చుతో రైళ్ల సంఖ్య పెంచి స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, నూతన ప్యాసింజర్ రైళ్లు, బోగీల సంఖ్య పెంచవచ్చు. సుఖవంతమైన, ఎటువంటి అసౌకర్యం లేకుండా పరిశుభ్రమైన రైలు ప్రయాణం చేసినప్పుడే 'స్వచ్ఛ రైల్- స్వచ్ఛ్ భారత్' నినాదానికి సార్థకత ఏర్పడుతుంది. ఈ దిశగా రైల్వే అధికారులు దృష్టి సారించాలి.



# అదిరే స్టిల్‌తో మన శంకర వరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి మాస్-అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంఅద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తోంది.విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు.షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.తాజాగా మేకర్స్ సినిమా నుంచి రిలీజ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి కొత్త స్టిల్ అదిరిపోయింది. బ్లాక్ సూట్, వైట్ షర్ట్, కళ్లకు డార్క్ గ్లాసెస్ తో ఒక చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న మెగాస్టార్ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇప్పటికే మీసాల పిల్ల, శశిరేఖ పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్ గా సంచలనం సృష్టించాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న చిరంజీవి, వెంకటేష్ పై చిత్రీకరించిన పాటని రిలీజ్ చేయబోతున్నారు. దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలోనే రాబోతోంది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న మన శంకర వర ప్రసాద్ గారు జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది.





# 'శంబాల' లాంటి చిత్రాల్ని థియేటర్లో చూస్తేనే ఆ ఫీల్‌ను ఎంజాయ్ చేయగలుగుతారు

**::: హీరో ఆది సాయి కుమార్**

ఆది సాయి కుమార్ హీరోగా తెరకెక్కిన 'శంబాల' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 23న ఆది సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో ముచ్చటిస్తూ 'శంబాల' గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. 'శంబాల' చిత్రం బాగా వచ్చింది. ఆడియెన్స్‌కి మా సినిమా బాగా నచ్చుతుంది.'శంబాల' చిత్రంలో అద్భుతమైన పోరాట సన్నివేశాలున్నాయి. రాజ్ కుమార్ మాస్టర్ అన్ని యాక్షన్ సీక్వెన్స్‌కి రిహార్సల్స్ చేశారు. దర్శకుడు యుగంధర్‌తో పాటుగా రాజ్ కుమార్ ట్రావెల్ చేశారు. క్లైమాక్స్‌లో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోతుంది. 80వ దశకంలో వచ్చే కథ కాబట్టి.. లుక్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. అందుకే కాస్ట్యూమ్స్ ని చాలా సెలెక్టివ్‌గా తీసుకున్నాం.'శంబాల' చిత్రంలో ఎక్కువ వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉండవు. కానీ ఉన్న వాటిని మాత్రం చాలా జాగ్రత్తగా చేసుకున్నాం. ఆ అవుట్ పుట్ చూసి మేం అంతా సంతృప్తి చెందాం. 'శంబాల' అనేది ఉందా? లేదా? అనేది ఎవ్వరికీ తెలీదు. మన పురాణాల ప్రకారం శంబాలకి ఓ మంచి గుర్తింపు ఉంది. శంబాల అని టైటిల్ చెప్పినప్పుడే నేను చాలా ఎగ్జైట్ అయ్యాను.యుగంధర్‌కి సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంటుంది. యుగంధర్ గారి మొదటి చిత్రం నాకు చాలా ఇష్టం. ఈ కథ కోసం ఆయన చాలా కష్టపడ్డారు. చెప్పిన కథను తెరపై చూపించారు. ఆయన పెద్ద డైరెక్టర్ అవుతారు. నిర్మాతలు ఎంతో ప్యాషన్‌తో 'శంబాల'ని నిర్మించారు. మేం ఎక్కడా కూడా వేస్టేజ్ చేయకుండా సినిమాను తీశాం. నా మార్కెట్ కంటే ఎక్కువగానే ఖర్చు పెట్టారు అన్నారు.

# సిగ్మా టీజర్ రిలీజ్

సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ మరో ప్రతిష్టాత్మక వెంచర్ సిగ్మా తో రాబోతోంది. ఈ సినిమాతో కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. సందీప్ కిషన్ హీరో నటిస్తున్న ఈ చిత్రం యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ కు అద్భుతమై రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ అదిరిపోయే టీజర్ రిలీజ్ చేశారు. దర్శకుడిగా జేసన్ సంజయ్ తొలి అడుగే బలమైన స్టేట్‌మెంట్‌లా కనిపిస్తుంది. స్టైలిష్‌గా, హై-ఆక్టేన్ కట్స్‌తో రూపొందిన ఈ టీజర్‌లో ఆయన కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపిస్తుంది. ఎస్. తమన్ అందించిన దుమ్మురేపే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ఎనర్జీ, ఇంటెన్సిటీని మరింత పెంచింది. సందీప్ కిషన్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో టీజర్ లో అదరగొట్టారు. యాక్షన్, ఇంటెన్సిటీ, ఎనర్జీమూడు అంశాల్లోనూ ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ అదిరిపోతుంది. అంతర్గత సంఘర్షణ, ఆశయం, సహజ స్వభావంతో మలచబడిన పాత్రలో ఆకట్టుకున్నారు. సందీప్ కిషన్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటిస్తుండగా, రాజు సుందరం, అన్బు థాసన్, యోగ్ జాపీ, సంపత్ రాజ్, కిరణ్ కొండ, మహాలక్ష్మి సుధర్శనన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కేథరిన్ ఒక హై-ఎనర్జీ స్పెషల్ సాంగ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. మల్టిలింగ్వల్ చిత్రంగా రూపొందుతున్న సిగ్మా 2026 సమ్మర్‌లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్' ప్రారంభం



కొండాపూర్ లోని శావీదీ మాల్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఆసియాలోనే మొట్టమొదటి రియల్-లైఫ్ మల్టీ-థీమ్ అడ్వెంచర్ డెస్టినేషన్ 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్' ప్రారంభమైంది. AMB మాల్‌లోని 6వ అంతస్తులో సుమారు 38,000 చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేశారు. ఇది కేవలం చూసే వినోదం మాత్రమే కాదు, సందర్శకులు స్వయంగా కథలో పాత్రధారులుగా మారి నడుస్తూ సాహసాలను అనుభవించే సరికొత్త ఫార్మాట్.నేషనల్ అవార్డు గ్రహీత, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ తవ్వ శ్రీనివాస్ ఈ 'మ్యాజిక్ డిస్ట్రిక్ట్'కు రూపకల్పన చేశారు. భారతీయుల మేధస్సు, సృజనాత్మకతను ప్రపంచానికి చాటిచెప్పడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. భారతీయ ప్రజలకు సరికొత్త సాహసాలను పరిచయం చేసేందుకు మా కూతురు, ఆపరేషన్ మేనేజర్ చందన లిపి అమెరికాలో జాబ్ వదిలేసి వచ్చింది. ఈ ఫేస్ 1 ఇప్పుడు ప్రారంభించాము అన్నారు తవ్వ శ్రీనివాస్. ఆపరేషన్ డైరెక్టర్ చందన లిపి మాట్లాడుతూ... మొదటి దశలో నాలుగు సాహస ప్రపంచాలను అందుబాటులోకి తీసుకొచ్చాము అన్నారు.



# పునర్జన్మల 'గత వైభవం'

పురాణ గాథల్లోని దేవలోకం నుంచి స్వాతంత్ర్యానికి పూర్వం వరకు నాలుగు విభిన్న కాలాల నేపథ్యంలో పునర్జన్మల కథాంశంతో రూపొందిన కన్నడ చిత్రం 'గత వైభవ'. నవంబర్‌లో విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రం 'గత వైభవం' పేరుతో జనవరి 1న తెలుగులో విడుదలకు సిద్ధమవుతున్నది. ఎస్ఎస్ దుష్యంత్, అషికా రంగనాథ్ జంటగా నటించిన ఈ చిత్రానికి సునీ దర్శకుడు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పురాణాలు, పునర్జన్మ, చారిత్రక ఘట్టాల కలబోతగా విజువల్ వండర్‌గా మెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు.

# మంటల్లో కార్తీక్ రాజు.. విలయ తాండవం ఫస్ట్ లుక్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ కార్తీక్ రాజు. కౌసల్య కృష్ణమూర్తి, అథర్వ సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు కార్తీక్ రాజు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న కార్తీక్ రాజు నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి విలయ తాండవం . ఈ మూవీకి వీఎస్ వాసు దర్శకత్వం వహిస్తున్నాడు. పార్వతి అరుణ్, పుష్ప ఫేం జగదీష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బ్యాక్‌డ్రాప్‌లో మంటలు, ఆ మంటల్లో కాలిపోతున్న వస్తువులు, కింద పడిపోయి ఉన్న ఫొటోఫ్రేమ్, హీరో తలకు కట్టు, ఓ చేతిపై మంటలు చెలరేగడం వంటి దృశ్యాలను చూడొచ్చు. కార్తీక్ రాజు క్యారెక్టర్ ఏదో సీరియస్ టాపిక్‌పై ఇంటెన్స్ గా సాగబోతున్నట్టు పోస్టర్ హింట్ ఇచ్చేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ప్రొడక్షన్ నెంబర్ 1గా వస్తోన్న ఈ చిత్రాన్ని మందల ధర్మారావు, గుంపు భాస్కర రావు జీఎంఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.




Owned and Published by Sirigiri Varadaraju, Printed at: Shesha Sai Enterprises, Plot No. 98/1, CIE, Phase 2, Gandhinagar, Hyderabad - 37, Telangana State, India, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com